ధర్మపురి: గోదావరి నదిలో స్నానాలు చేస్తున్న భక్తులు

ధర్మపురి: లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ ఆవరణలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

సారంగాపూర్: రేచపల్లి శ్రీజగన్నాథ స్వామి ఆలయంలో దీపాలు వెలిగించిన భక్తులు

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక సత్యనారాయణ వ్రతాలు
- దీపారాధన చేసిన మహిళలు

జగిత్యాల/ధర్మపురి/జగిత్యాల టౌన్/మేడిపల్లి/మారుతీనగర్/పెగడపల్లి/కథలాపూర్/సారంగాపూర్/రాయికల్/కోరుట్ల రూరల్/మెట్‌పల్లి రూరల్, నవంబర్ 15: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లాలోని ఆలయాల్లో శుక్రవారం భక్తుల సందడి నెలకొంది. ఇంట్లో తులసీ కోట వద్ద మహిళలు దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఆలయాలకు వెళ్లి దీపాలను వెలిగించి, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కాగా, జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్‌లో గల కోదండ ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేశారు. శివాలయాల్లో భక్తులు ఉదయం కార్తీక దీపాలను వెలిగించి బ్రాహ్మణులకు దీప దానాలు చేశారు. బైపాస్ రోడ్డు సమీపంలోని అష్టలక్ష్మీ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. ధరూర్ క్యాంపులోని

ధర్మపురి: నదిలో కార్తీక దీపాలు వదులుతున్న భక్తులు

అయ్యప్ప ఆలయంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత–సురేశ్ ప్రత్యేక పూజలు చేశారు. మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలు కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెట్‌పల్లి పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో వేద పండితుడు విధుమౌళి శర్మ ఆధ్వర్యంలో చండీ హోమం, ప్రత్యేక పూజలు చేశారు. మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అలాగే, ఆదర్శనగర్‌లోని గురుద్వార్ వద్ద గురునానక్ జయంతిని సిక్కులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో త్రిశక్తి ఆలయ అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. పెగడపల్లి మండలంలోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి, కార్తీక దీపాలు వెలించారు. కథలాపూర్ మండలం చింతకుంటలోని సత్యానందాశ్రమంలోని తారకేశ్వరస్వామి ఆలయంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం కుంకుమ, తులసీ పూజలు చేశారు. ధర్మపురి క్షేత్రానికి వేకువజాము నుంచే భక్తులు చేరుకొని గోదావరిలో పుణ్యస్నానాలాచరించి, కార్తీక దీపాలను వదిలారు. అనంతరం నర్సింహ స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించారు. ధర్మపురిలోని బ్రహ్మపుష్కరిణి (కోనేరు)లో దీపాలంకరణ చేశారు. అంతకుముందు బోగమండపంలో లక్ష్మీనరసింహ స్వామి చిత్రపటం ఉంచి ఆలయ వేదపండితుడు బొజ్జ రమేశ్‌శర్మ, ఉప ప్రధాన అర్చకుడు నంబి శ్రీనివాసాచారి పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరై దీపాలు వెలిగించారు. పూజల్లో ఈవో సంకటాల శ్రీనివాస్, నాయకులు సంగబట్ల దినేశ్, చిలుముల లక్ష్మణ్, వేముల రాజు, సంగ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రాయికల్, కోరుట్ల పట్టణాలతో పాటు మండలాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. రాయికల్‌లోని పంచముఖ లింగేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. మెట్‌పల్లి మండలంలోని ఆలయాల్లో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. కోరుట్ల మండలం వెంకటాపూర్ శివారులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చన, సత్యనారాయణ వ్రతాలు, డోలోత్సవం, హోమం నిర్వహించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో మాజీ ఎంపీపీ తోట నారాయణ, కోరుట్ల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్కం రాజేశ్, ఆలయ ఈవో విక్రమ్, నాయకులు పాల్గొన్నారు.

రాయికల్: సత్యనారాయణ వ్రతం ఆచరిస్తున్న భక్తులు

కోరుట్ల రూరల్: స్వామి వారికి పూజలు చేస్తున్న భక్తులు

మారుతీనగర్: ఓంకారేశ్వరాలయంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న మహిళలు

రమణారావుపై కక్ష పూరితంగానే కేసు

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ నాయకులు

పెగడపల్లి, నవంబర్ 15: పెగడపల్లి సహకార సంఘం చైర్మన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత వోరుగంటి రమణారావుపై రాజకీయ కక్ష పూరితంగానే అట్రాసిటీ కేసు నమోదు చేశారని మండల బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. రమణారావు అన్ని వర్గాల వారిని సమానంగా చూడడంతో పాటు అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందించే నాయకుడని తెలిపారు. దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రమణారావును దళిత వ్యతిరేకి అని పలువురు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీలు బోధనపు రాంచంద్రం, కాశెట్టి సత్తయ్య, బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు బొమ్మెన స్వామి, నాయకులు ఏనుగు స్వామి, ముద్దం మల్లేశం, బొల్లారపు సురేశ్, ఎల్కటూరి రవి, తిర్మణి రమణారెడ్డి, ఉప్పలంచ లక్ష్మణ్, బాలుసాని శ్రీనివాస్, గుర్రం తిరుపతిరెడ్డి, భూమేశ్, నేరెళ్ల గంగాధర్, దాసరి శ్రీను, నలువాల లక్ష్మణ్, తడగొండ నరేశ్, సంతోష్, అరుణ్, ఎల్లయ్య, లచ్చయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

పుస్తక ప్రదర్శనను పరిశీలిస్తున్న గ్రంథపాలకులు

జగిత్యాల టౌన్, నవంబర్ 15: జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలను అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం గ్రంథాలయాలను అభివృద్ధి చేయడంతో పాటు వాటిలో పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథపాలకురాలు శకుంతల, కార్యాలయ ఇన్‌చార్జి కవిత, జమునారాణి, ఎం సరోజన, అనిత, చందన, గ్రంథాలయ సిబ్బంది ఎల్ అనిల్, రాజు, విజయ, ఎస్ కృష్ణస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

గురునానక్ జయంతి వేడుకలు

గురునానక్‌కు ప్రార్థనలు చేస్తున్న సిక్కులు

జగిత్యాల/జగిత్యాల టౌన్, నవంబర్ 15: జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో శుక్రవారం గురునానక్ జయంతి నిర్వహించారు. గురునానక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, నరేందుల శ్రీనివాస్, బండారి మల్లికార్జున్, తునికి అంజన్న, కస్తూరి లక్ష్మారెడ్డి, మ్యాన సుధాకర్, సిరిపురం గంగారాం, చీట్ల గంగాధర్, ఎడమల వెంకట్ రెడ్డి, ప్రసాద్ రావు, విఠల్, గంగాధర్, బీ గంగాధర్ పాల్గొన్నారు. అలాగే, టీఆర్‌నగర్‌లో గురునానక్ జయంతి వేడుకలను సిక్కు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురునానక్‌కు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సిక్కు కమిటీ సభ్యులు సర్దార్ ప్రేమ్‌సింగ్, రాజుసింగ్, రమేశ్‌సింగ్, ఉదయ్‌సింగ్, జగదీష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ రాష్ట్ర సభ్యుడికి సత్కారం

ఐఎంఏ రాష్ట్ర సభ్యుడు, క్రీడాకారులను సన్మానిస్తున్న బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు

జగిత్యాల రూరల్, నవంబర్ 15: ఐఎంఏ రాష్ట్ర సభ్యుడిగా ఎన్నికైన డాక్టర్ వేణుగోపాల్ రెడ్డిని జగిత్యాలలోని ఓల్డ్ హైస్కూల్లో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. అలాగే, గురుకుల పాఠశాల పీడీలు స్నేహ, ఉమ, జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన అభినవ్, దీలీప్ చంద్రను శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పేట అధ్యక్షుడు విశ్వప్రసాద్, పీడీలు నిరంజన్, రవి కుమార్, కృష్ణప్రసాద్, అజయ్‌బాబు, సాగర్, వేణు, మంగ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో రథయాత్ర

రథయాత్రకు స్వాగతం పలుకుతున్న మహిళలు

సారంగాపూర్, నవంబర్ 15: బీర్‌పూర్ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ధర్మజాగరణ సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రథయాత్ర నిర్వహించారు. మహిళలు, ధర్మజాగరణ సమితి సభ్యులు మంగళహారతులతో రథయాత్రకు స్వాగతం పలికారు. రథంపై ఉన్న ఉత్సవ విగ్రహాలకు పూజలు చేశారు. కార్యక్రమంలో ధర్మజాగరణ సమితి సభ్యులు వేముల రాంరెడ్డి, మహేశ్, వొద్దిపర్తి మధుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోవర్ధన పూజ

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 15: మెట్‌పల్లి మండలం చౌలమద్ది శివారులోని ఇస్కాన్ (హరేకృష్ణ మందిరం) ఆలయంలో శుక్రవారం గోవర్ధన పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చన, గోవర్ధానాభిషేకం, కీర్తన, మహ హారతి, తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 108 రకాల వంటకాలతో తయారు చేసిన ప్రసాదాలతో గోవర్ధనగిరి ఆకారంలో పర్వతాన్ని తయారు చేసి, స్వామి వారికి నైవేద్యంగా సమర్పించి గోవర్ధన పూజ జరిపారు. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలతో పాటు ఇతర గ్రామాల భక్తులు హాజరై స్వామి వారి సేవలో తరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.

డీఎస్పీకి సత్కారం

కోరుట్ల, నవంబర్ 15: మెట్‌పల్లి డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాములును కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు శుక్రవారం శాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఇక్కడ నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నర్సయ్య, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బద్ది మురళీధర్, ఉయ్యాల శోభన్, నేరెళ్ల శ్రీధర్, మేకల హనుమాండ్లు, గోరుమంతుల నారాయణ, తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED HELPERS
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

CHANGE OF NAME
I, SANGITA SURESH FATING, W/o. SURESH FATING, R/o.D-55, NTPC, PTS, Jyothinagar, Ramagundam, have changed my name from GEETA GOVINDRAO SARODE to SANGITA SURESH FATING for all further purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సాయప్ప ట్రస్టు ఆధ్వర్యంలో దీక్షాపరులకు భిక్ష

రాయికల్, నవంబర్ 15: రాయికల్ అయ్యప్ప ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్షాపరులకు సాయప్ప ట్రస్టు ఆధ్వర్యంలో సంక్రాంతి వరకు భిక్ష, రాత్రి అల్పాహారం ఏర్పాటు చేయగా, ట్రస్టు చైర్మన్ నివేదిక కృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాయప్ప ట్రస్టు వైస్ చైర్మన్ హిమవంత రావు, మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, భరత్ రెడ్డి, ఎనగందుల రమేశ్, రామకృష్ణ, సింగని రమేశ్, నీరటి శ్రీను, మరిపెల నారాయణ గౌడ్, గన్నె రాజరెడ్డి, వేణు, సత్త య్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీఎస్పీ

కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతున్న డీఎస్పీ రఘుచందర్

పెగడపల్లి, నవంబర్ 15: పెగడపల్లిలోని కొనుగోలు కేంద్రాన్ని డీఎస్పీ రఘుచందర్ శుక్రవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు, ధాన్యం కొనుగోళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్యాల సీఐ నీలం రవి, పెగడపల్లి ఎస్ఐ రవి కిరణ్, సింగిల్ విండో కార్యదర్శి తడ్కమడ్ల గోపాల్‌రెడ్డి, సిబ్బంది హైమద్, అనిల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్‌కు సత్కారం

నవీన్‌కుమార్‌ను సన్మానిస్తున్న స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

మెట్‌పల్లి, నవంబర్ 15: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన పుల్లూరి నవీన్‌కుమార్‌ను శుక్రవారం స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కోట కిరణ్‌కుమార్, ద్యావరశెట్టి రమేశ్, బండారి ప్రసాద్, గోపి, మారుతి, ఎలగందుల వేణుగోపాల్, కోట వాసు, దొంతుల చక్రపాణి, కృపాల్, తాటికొండ శ్రీధర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లొంక లక్ష్మీవెంకటనరసింహా స్వామి కల్యాణం


లొంక లక్ష్మీవేంకటనరసింహ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి, నవంబర్ 15: భీమారంలోని లొంక లక్ష్మీవెంకటనరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు చెక్కపల్లి అరుణ, ఉత్కం శంకర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్, కాంగ్రెస్ భీమారం, మేడిపల్లి మండలాల అధ్యక్షులు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఏనుగు రమేశ్‌రెడ్డి, నాయకులు బొమ్మెన ప్రశాంత్, చెక్కపల్లి సంజీవ్, బక్కూరి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, నవంబర్ 15: కొండాపూర్ గ్రామానికి చెందిన గుండేటి కళావతికి రూ. 35 వేలు, పెండెం ప్రమీలకు రూ. 23 వేలు, చింతల పోచయ్యకు రూ. 20 వేలు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, లబ్ధిదారులకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు స్వామిగౌడ్, రాజేశ్, కృష్ణ, ప్రేమ్‌సాగర్, నాగరాజు, నారాయణ, శ్రీనాథ్, ఎర్రయ్య, అన్వర్, నిలేశ్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-4 ఉద్యోగాలు సాధించిన జిల్లావాసులు

లక్ష్మణ్

మనోహర్

నవ్య

పెగడపల్లి, నవంబర్ 15: పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన తాటిపాముల లక్ష్మణ్ గ్రూప్–4లో ప్రతిభ చూపి ఉస్మానియా యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు. లక్ష్మణ్ ఇది వరకే సింగరేణిలో ఉద్యోగం చేస్తున్నాడు. అలాగే, గ్రామానికి చెందిన బైర మనోహర్ ఎక్సైజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించగా, ఇది వరకే పోలీస్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. శంబర్తి మల్లేశం మున్సిపల్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించగా, ఇదివరకే పోలీస్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. నామాపూర్‌కు చెందిన ఆరెల్లి విజ్ఞాన్ జూనియర్ అకౌంటెంట్ ఉద్యోగం సాధించాడు.

సారంగాపూర్, నవంబర్ 15: మండలంలోని మ్యాడారం తండాకు చెందిన భుక్యా విక్రమ్ గ్రూప్–4 ఫలితాల్లో ప్రతిభ చూపి ఉద్యోగం సాధించాడు. విక్రమ్‌ను గ్రామస్తులు అభినందించారు.

రాయికల్, నవంబర్ 15: రామాజీపేట గ్రామానికి చెందిన కోల రంజిత్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు. రంజిత్ కుమార్ 8 నెలల క్రితం కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు.

వెల్గటూర్, నవంబర్ 15: రాజక్కపల్లికి చెందిన బోడకుంటి నవ్య గ్రూప్–4 ఉద్యోగం సాధించింది. కాగా, నవ్య ఇదివరకే కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి హైదరాబాద్‌లో ట్రైనింగ్ చేస్తున్నది. నవ్యను మాజీ సర్పంచ్ బోడకుంటి రమేశ్, నాయకుడు తిరుపతి, గ్రామస్తులు అభినందించారు.

వైభవంగా సత్యనారాయణస్వామి జాతర

కథలాపూర్, నవంబర్ 15: కలికోట గ్రామంలో సత్యనారాయణస్వామి జాతర శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో భక్తులు సత్యనారాయణస్వామి వ్రతాలను ఆచరించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎరువుల గోదాం నిర్మాణానికి భూమిపూజ


గోదాం నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ బాపురెడ్డి

కథలాపూర్, నవంబర్ 15: కథలాపూర్ మండలం కలికోట గ్రామంలో ఎరువుల గోదాం నిర్మాణానికి మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. భూషణరావుపేట సహకార సంఘం ఆధ్వర్యంలో 200 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంను నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ గోదాం నిర్మాణం పూర్తయితే రైతులకు సరిపడేలా ఎరువులు, విత్తనాలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో సీఈవో ఉశకోల అరుణ్, డైరెక్టర్లు గుండారపు గంగాధర్, శ్రీకాంత్‌రెడ్డి, అనంతరెడ్డి, నాయకులు నాగేశ్వర్‌రావు, సీతారామ్‌నాయక్, కల్లెడ గంగాధర్, బొమ్మ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలి

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 15: మండలంలోని వెల్లుల్లలో అనుమతి లేకుండా చేపడుతున్న సెల్‌టవర్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు కోరారు. సెల్‌టవర్ ఏర్పాటు చేస్తున్న స్థలం వద్ద శుక్రవారం గ్రామంలోని 7, 8, 9, 10వ వార్డులకు చెందిన ప్రజలు ఆందోళన చేపట్టారు. అధికారులు స్పందించి సెల్ టవర్ పనులను నిలిపివేయాలని కోరారు.

కరికొండ లక్ష్మీనృసింహస్వామి జాతర

కథలాపూర్, నవంబర్ 15: భూషణరావుపేట గ్రామంలో కరికొండ లక్ష్మీనృసింహస్వామి జాతర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గుట్టపై ఉన్న ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో స్వామి వారి కల్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు. అర్చకుడు రవీందర్, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

మేడిపల్లి, నవంబర్ 15: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు ముథోల్‌లో జరిగిన 10వ జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో మేడిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి బహుమతులు, ఓవరాల్ చాంపియన్ గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు శుక్రవారం తెలిపారు. విద్యార్థులతో పాటు పీఈటీలు గాజుల నిరంజన్ కుమార్, సురేశ్‌ను ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, మాజీ ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

కొండగట్టులో గిరి ప్రదక్షిణ

మల్యాల, నవంబర్ 15: కొండగట్టు అంజన్న ఆలయ పరిసరాల చుట్టూ గల కొండచుట్టూ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని చిలుకూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి ఆత్మరాం సురేశ్ మహారాజ్ నేతృత్వంలో శుక్రవారం చేపట్టారు. కొండగట్టు దిగువన గల ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రారంభమైన గిరిప్రదక్షిణ ఘాట్‌రోడ్ మార్గం ద్వారా ఆలయానికి, అక్కడి నుంచి కొండచుట్టూ గల తోవల మీదుగా సుమారు 9 కిలోమీటర్ల మేర కొనసాగి కొండగట్టుకు చేరుకుంది. కార్యక్రమంలో హనుమాన్ భక్తులు తదిరులు పాల్గొన్నారు.

నేడు సోషల్ ఆడిట్‌పై బహిరంగ చర్చ వేదిక

సారంగాపూర్, నవంబర్ 15: సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం సోషల్ ఆడిట్‌పై బహిరంగ చర్చ వేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చౌడారపు గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు సేకరించిన వివరాలను వెల్లడిస్తారని తెలిపారు.

పాదయాత్రకు ఘన స్వాగతం

ధర్మపురి, నవంబర్ 15: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా భద్రాచలంలో చేపట్టిన మహా పాదయాత్ర శుక్రవారం రాయపట్నం వద్దకు చేరుకోగా వెల్గటూర్, ధర్మపురి మాల సంఘాల సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు పులి లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు పానుగంటి రాజయ్య, కార్యదర్శి చెనెల్లి సుమన్, నాయకులు అల్లునూరి సతీశ్, పులి ఎల్లయ్య, అనంతుల లక్ష్మణ్, తరల్ల కార్తీక్, గౌరి తిరుపతి, గందం చంద్రయ్య, బోగే శ్రీనివాస్, పులి పోచయ్య, పులి పుట్టలయ్య, భూపల్లి పోచయ్య, భూపెల్లి ఆనంద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల టవర్ సర్కిల్, నవంబర్ 15: జిల్లా కేంద్రంలోని గోవింద్‌పల్లి చౌరస్తా, అభ్యాస స్కూల్, బచ్‌పన్ స్కూల్, భాగ్యనగర్ ఏరియాలకు శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈఈ రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

కోరుట్ల రూరల్, నవంబర్ 15: మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, నాయకులు కట్కం రాజేశ్, ఏలేటి మహిపాల్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, విఠల్, రవీందర్‌రెడ్డి, నర్సయ్య, సుధాకర్, శ్రీనివాస్, నసీర్, రంజిత్‌రెడ్డి, నవీన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.